ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 81
సంచిక : 204
పేజీలు : 4

బుధవారం, ఏప్రిల్ 08, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- క్లినికల్ సంస్థలకు నిబంధనల ప్రకారం అనుమతులు



**టీ మీడియా, ఏప్రిల్ 7,ఖమ్మం:**పిసి పిఎన్డిటి చట్టం 1994, రూల్స్ 1996 ను జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం పిసి పిఎన్డిటి చట్టంపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా జడ్జిలు డి. రాం ప్రసాద రావు, వి.శ్రీనయ్య, అదనపు డిసిపి బి.రామానుజంలతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి స్కానింగ్ కేంద్రాలకు సంబంధించి 10 కొత్త దరఖాస్తులు, 11 రెన్యువల్, మొత్తం 21 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. తదుపరి సమావేశంలో పూర్తి వివరాలతో రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు.ప్రతి స్కానింగ్ యంత్రం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌లో ఉండాలని, అర్హత కలిగిన వారు మాత్రమే స్కానింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి స్కాన్‌కు సంబంధించిన వివరాలను ఫారం-ఎఫ్ లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, అన్ని రిఫరల్ వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. మొబైల్ స్కానింగ్ యంత్రాలు అనుమతించబడవని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రం ఫారం-ఎఫ్ వివరాలను ప్రతి నెలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో పిసి పిఎన్డిటి కేసులు 5, ఎమ్‌టీపీ కోర్టు కేసులు 3 ఉన్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.ఖమ్మం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం 2010 క్రింద మొత్తం 658 సంస్థలు నమోదు అయ్యాయని రెన్యువల్, కొత్త అనుమతులు మంజూరు చేసే సమయంలో అన్ని నిబంధనలను తప్పనిసరిగా రెండు, మూడు సార్లు సమగ్రంగా పరిశీలించాలని, ఈ విషయంలో ఏ చిన్న అంశం కూడా విస్మరించకుండా, ప్రతి ప్రమాణాన్ని ఖచ్చితంగా ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐ.ఎం.ఏ. అధ్యక్షులు డాక్టర్ ఎస్. రెహానా బేగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు డిఎంహెచ్‌ఓ డా. చందూ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా. వేణుమాధవ్, కమిటీ సభ్యులు, ఎన్జీఓ ఎం. కుముదిని, డిసిపిఓ విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎంపీ రఘురాం రెడ్డి

**టీ మీడియా ,ఏప్రిల్ 7 ,కూసుమంచి:** అహర్నిశలు శ్రమించే రైతు సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయమని పార్లమెంటు సభ్యులు, రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మండలంలోని జిల్లా చెరువు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెమటోడిచ్చి పండించిన రైతు పంటకు మద్దతు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్య దళారుల దోపిడీ బారిన పడకుండా నేరుగా రైతులు తమ పంటను కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. రైతు శ్రమ వృధా కాకుండా చూసేందుకే ప్రభుత్వాలు పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. నాణ్యతలు పాటిస్తూ పంటను రైతులు విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు సమకూర్చాలని ఎంపీ రఘురాం రెడ్డి అధికారులకు సూచించారు. తమ పంటను విక్రయించుకునేందుకు దూరపు ప్రాంతాలకు వెళ్లకుండా ఈ కేంద్ర ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ దొడ్డ సైదులు, ఎంపీ ఓ రాజారావు, జీళ్ళ చెరువు గ్రామ సర్పంచ్ అయితగాని వెంకటరమణ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మల్లెల స్వాతి, గంగాభవాని, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, ఎండి హఫీజ్దీన్, జూకూరి గోపాల్ రావు, బజ్జూరి వెంకటరెడ్డి, చాట్ల పరశురాం, మంకన వాసు, కంచర్ల జీవన్ రెడ్డి, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని నిలబెట్టాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**టీ మీడియా, ఏప్రిల్ 7, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచ వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాలో ప్రజలకు నాణ్యమైన మరియు అందుబాటులో ఉన్న వైద్య సేవలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అత్యంత కీలకమని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ నమ్మకాన్ని నిలబెట్టడం ప్రతి అధికారి, సిబ్బందిపై ఉన్న బాధ్యతగా తెలిపారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6 నుండి 11వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇతర జిల్లాలతో పోలిస్తే ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఉన్న నమ్మకం విశేషమని తెలిపారు .క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు రాష్ట్ర స్థాయి అవార్డులను స్వీకరించేందుకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతికి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో కూడా అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న వివిధ



కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 43 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు దారా ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసాద్ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజస్వి, వైద్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

- రూ.15 వేల జరిమానా
- విచారణ అధికారులను అభినందించిన సీపీ

**టీ మీడియా,ఏప్రిల్07,సింగరేణి(కారేపల్లి):** లైంగిక వాంఛ తీర్చటానికి తిరస్కరించిన వృద్ధురాలని దారుణంగా ముక్కలుముక్కలుగా చేసి హత్య చేసిన నిందితుడికి మంగళవారం జిల్లా రెండోవ అదనపు మరియు సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.15 వేలు జరిమాన విధించింది. దీనికి సంబంధించి కారేపల్లి ఎస్సై బైరు గోపి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 ఏప్రిల్ 21న కారేపల్లి అంబేడ్కర్ కాలనీకి చెందిన ఆదెర్ల ఉపేందర్, భజ్యాతండాకు చెందిన అజ్మీరా నాజి(70) అనే వృద్ధురాలని మాయమాటలకో తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ తన లైంగిక వాంఛ తీర్చమని బలవంతం చేశాడు. దీనికి వృద్ధురాలు తిరస్కరించటంతో సైకోగా మారిన ఉపేందర్, వృద్ధురాలని తన ఇంటి వద్దనే క్రూరంగా హత్య చేశాడు. ఆమె కాళ్లు, చేతులు, తలను, మొండెం నుంచి వేరు చేసి బస్తాలో వేసుకుని మరో యువకుడి సాయంతో తరలించేందుకు ప్రయత్నించాడు. సహాయంగా వచ్చిన యువకుడు బస్తా గురించి వాకబు చేయగా బస్తాలో అడవి పంది మాసం ఉందని, దుర్వాసన వస్తుండటంతో అటవీ అధికారులు చూస్తే కేసు అవుతుందని బయట పడవేస్తున్నట్లు నమ్మబలికాడు. వృద్ధిరాలిని మృతదేహ ముక్కలను యువకుడి సాయంతో మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, తిర్లాపురం రైల్వే ట్రాక్ పై పడవేశాడు.సహాయం చేసిన యువకుడు, నిందితుడైన ఉపేందర్ మాటలతో అనుమానం వచ్చి ట్రాక్ పై వేసిన బస్తా మూట విప్పి చూడగా అందులో మొండెం కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన యువకుడు విషయాన్ని కారేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు ఉపేందర్ ను పట్టుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. లైంగిక వాంఛ తీర్చమని అడిగితే తిరస్కరించినందుకే హత్య చేశానని, శవాన్ని మాయం చేసేందుకే ఇలా చేశానని పోలీసుల ఎదుట ఉపేందర్ ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు



కావటంతో న్యాయమూర్తి వెంపటి అపర్ణ తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటిపబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, అప్పటి విచారణ అధికారులు ఇన్‌స్పెక్టర్లు పి.సురేష్, బీ.శ్రీనివాసులు, ఆరిఫ్ అలీఖాన్, అదనపు ప్రభుత్వ న్యాయవాది పీ.స్వప్న, కారేపల్లి ఎస్సై బైరు గోపి, కోర్టు డ్యూటీ ఆఫీసర్/హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ (ఎస్సై) యూసఫ్ (హోంగార్డ్) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## సంత బంద్‌కు గ్రామపంచాయతీ నోటీస్

**టీ మీడియా,ఏప్రిల్07,సింగరేణి(కారేపల్లి):** దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కారేపల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి సంత నిర్వహిణ చేయవద్దని సింగరేణి గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీసు జారీ చేశారు. సంత నిర్వాపించేందుకు గ్రామపంచాయతీకి సంత ఆదాయంలో 15 శాతం చెల్లించాల్సి ఉంది. 2014 నుండి 10 ఏండ్లుగా దేవదాయశాఖ సంతకు సంబంధించి గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు చెల్లింపు చేయటం లేదు. గత పాలక వర్గాలు సంత ఆదాయ వనరులపై ఇప్పటి వరకు దృష్టి పెట్టలేదు. ఈసారి పాలకవర్గం సంత ఆదాయంలో 15 శాతం పన్ను రూపేణా ఆదాయం పంచాయతీ జమ చేయాలని పట్టుపడుతూ వస్తుంది. దానిలో భాగంగా



ఇప్పటికే నాల్గు నోటీసులు జారీ చేసింది. దీనిపై దేవాదాయశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి సైతం తీసుకవెళ్ళారు. అయినా దానిపై స్పష్టత ఇవ్వక పోవటంతో గ్రామపంచాయతీ కార్యదర్శి బీ.నెహ్రూ సోమవారం మరో నోటీసును శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ఈవో కు జారీ చేశారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రయివేటు సంతకు సంబంధించి 15 శాతం ఆదాయం చెల్లింపు జరగనందున ఈనెల12వ తేది ఆదివారం నిర్వహించే సంతను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు కార్యదర్శి నోటీసును అందజేశారు. దీనిపై దేవాదాయశాఖ అధికారులు



## పార్టీ ప్రతిష్టకు పరీక్షగా ఇసుక వివాదం

### -రాజకీయ వర్గాల్లో ఆత్మపరిశీలన

**టీ మీడియా, ఏప్రిల్ 7 ,సత్తుపల్లి:** ?సత్తుపల్లి మండలం నారాయణపురం శివార్లలో వెలుగులోకి వచ్చిన అక్రమ ఇసుక రవాణా ఉదంతం, ఇప్పుడు కేవలం ఒక చట్టపరమైన సమస్యగానే కాకుండా, రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆత్మపరిశీలనకు దారితీస్తోంది. వరంగల్ విజిలెన్స్ అధికారులు ఆంధ్ర ప్రాంతం నుండి వస్తున్న లారీలను పట్టుకోవడం ఒక ఎత్తయితే, ఈ వ్యవహారంలో వినిపిస్తున్న పేర్లు పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తున్నాయి.

**అంతర్గత విభేదాలు**

బేతుపల్లికి చెందిన ఒక ప్రముఖ నాయకుడు ఈ వివాదంలో కేంద్రబిందువు కావడం వెనుక కేవలం వ్యాపార ప్రయోజనాలే కాకుండా, సొంత పార్టీకి అనుబంధంగా ఉన్న వ్యక్తులతో నెలకొన్న ఘర్షణలే ప్రధాన కారణమని తెలుస్తోంది. కొందరు వ్యక్తులు చేసే పొరపాట్లు, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే వేలాది మంది కార్యకర్తల కష్టాన్ని "బూడిదలో పోసిన పన్నీరు"గా మారుస్తున్నాయి.నాయకత్వంపై ప్రజలకున్న అచంచలమైన విశ్వాసాన్ని ఇటువంటి సంఘటనలు దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజలు ప్రతి కదలికను గమనిస్తున్నారు. వారు ఏమీ మాట్లాడనంత మాత్రాన వారికి ఏమీ తెలియదని అనుకోవడం పొరపాటు. పార్టీ సిద్ధాంతాలు ఎంత గొప్పవైనా, క్షేత్రస్థాయిలో నాయకుల ప్రవర్తనే ప్రజలకు ప్రామాణికం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, వారిని దూరం పెట్టకపోతే ఆ "మచ్చ" కేవలం వ్యక్తులకు పరిమితం కాకుండా మొత్తం వ్యవస్థకు అంటుకుంటుంది. ఇసుక స్మగ్లింగ్ వివాదం ఒక చేదు నిజాన్ని గుర్తుచేస్తోంది:పార్టీ బలం నాయకుడి హోదాలో లేదు, వారు పాటించే విలువలలో ఉంది. పార్టీ పేరును అడ్డం పెట్టుకుని వ్యవస్థను మేనేజ్ చేయాలనుకోవడం తాత్కాలిక లాభమే తప్ప, లాంగ్ రన్‌లో అది పార్టీ పునాదులనే బలహీనపరుస్తుంది. ?కార్యకర్తలు కోరుకునేది ఒక్కటే.. పార్టీ ప్రతిష్టను కాపాడే నిజాయితీ, తప్పును సరిదిద్దే ధైర్యం! ?అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలి. వ్యక్తిగత ఎజెండాల కంటే పార్టీ ప్రయోజనాలే మిన్న అని నిరూపించాలి. ప్రజాస్వామ్యంలో అధికారం అంటే పరమాధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి.

## నీడ నీళ్ళు ఏర్పాటు చేసిన హెచ్ పీ గ్యాస్ యాజమాన్యం



**టీ మీడియా, ఏప్రిల్ 7 , తల్లాడ:** తల్లాడ స్థానిక పట్టణ కేంద్రానికి సమీపంలో ఉన్నా హెచ్ పీ గ్యాస్ గోదాం యాజమాన్యం కొంత కాలంగా గ్యాస్ లబ్ధిదారులకూ మంచి నీళ్ళ,నీడా,కూర్చునే వసతులు కే వై సి సౌకర్యం కల్పించకుండా అందిన కాడికి రుసుములు బణాయిస్తూ గేట్లు మూసి వేస్తూ, పశువులను తోలినట్లు పంపి వేస్తుంన్నారు అంటూ స్థానిక తహసీల్దార్ కీ పిర్యాదు చేయడం జరిగింది కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దృష్టికి కూడా వెళ్లడం జరిగింది. ఈ హెచ్ పి గ్యాస్ హోదా రద్దుపరిచి మరొకరికి ఇవ్వాలి బదిలీ చేయాలి అంటూ కోరుకుంటున్న హెచ్.పీ గ్యాస్ లబ్ధిదారులు.

## జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించేలా కృషి చేయండి



-ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి డబ్ల్యూజేఐ వినతి

**టీ మీడియా,ఏప్రిల్7, ఖమ్మం:** కరోనా సమయంలో నిలిపి వేసిన జర్నలిస్టుల రైల్వే ప్రయాణ రాయితీలను (రైల్వే కన్సెషన్) పునరుద్ధరించేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన జర్నలిస్టుల రైల్వే పాసుల సమస్య తన దృష్టిలో వుందన్నారు. ఖచ్చితంగా సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కోకన్వీనర్లు అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె.కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు కేంద్రం రైల్వే ప్రయాణ రాయితీ పాసులను పునరుద్ధరించక పోవడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీలను కరోనా మహమ్మారి వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని తెలిపారు.ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చక్కబడి, రైల్వే సేవలు పూర్తి స్థాయిలో పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను మాత్రం ఇంకా పునరుద్ధరించ లేదని ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తెచ్చారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా గతంలో రాయితీలను పునరుద్ధరించాలని సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ కోసం జర్నలిస్టులు నిరంతరం ప్రయాణాలు చేయాల్సి ఉంటుందని, ముఖ్యంగా గ్రామీణ మరియు జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఈ రాయితీ ఎంతో ఆర్థిక భరోసానిచ్చేదని, పాసులు నిలిపి వేయడం వల్ల జర్నలిస్టులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపారు.

## మహిళ సంఘాల ఋణాలలో అక్రమాల నిగ్గు తేల్చాలి



**విచారణ పేరుతో కాలయాపన సరికాదు**

**అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా సర్వే**

**టీ మీడియా,ఏప్రిల్07,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలం విజేత మండల మహిళా సమాఖ్య పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇచ్చిన ఋణాలలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి లు డిమాండ్ చేశారు. గ్రామాల్లో డ్వాక్రా మహిళల సమస్యలపై ఐద్వా మంగళవారం సర్వే నిర్వహించింది. డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్న మహిళలకు తెలియకుండానే స్త్రీనిధి, లింకేజీ రుణాలు రూ. లక్షలను విజేత మండల సమాఖ్య లోని వివిధ స్థాయి సిబ్బంది కాజేశారని సర్వేలో బాధిత మహిళలు తెల్పినట్లు ఐద్వా నేతలు తెలిపారు. మొట్లగూడెంలో వినాయక్, స్వరాజ్ గ్రూపులతో పాటు ఇతర గ్రామాలలోని గ్రూపులో గ్రామంతో సంబంధం లేనివారి పేర్లను చేర్పించి, గ్రామ దీపిక(బుక్ కీపర్), వెలుగు సీసీ, సిబ్బంది, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ లక్షల రూపాయల అవినీతి పాల్పడ్డట్టు తమ సర్వేలో మహిళలు తెలిపారన్నారు. ఋణాలతో సంబంధం లేని మహిళల పేర్లతో బ్యాంకులో బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వారిని ఒత్తిడికి గురి చేస్తున్నారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అక్రమాలపై ఉన్నత అధికారులు విచారణ పేరుతో ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం తప్ప సమస్య పరిష్కారం కావటం లేదని వారు ఆరోపించారు. సింగరేణి మండలంలో మహిళ స్వయం సహాయక సంఘాల రుణాలలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవటంలో జాప్యం జరుగుతుందని ఇది సహించరానిదని ఐద్వా నేతలు అన్నారు. తప్పుడు గ్రూపును తయారు చేయడం, గ్రామానికి సంబంధం లేని సభ్యులను గ్రూపులో ఉంచటం, గ్రామ సమాఖ్య సభ్యులకు తెలియకుండా తీర్మానాలను చేయడం లాంటి అక్రమచర్యలు స్పష్టంగా కనపడుతున్నా విచారణ, రికవరీలు పేరుతో అక్రమార్కులపై చర్యలకు కాలయాపన చేయడం సరికాదన్నారు. జిల్లా పిడి, ఇతర జిల్లా అధికారులు వెంటనే స్పందించి అక్రమాలను అరికట్టాలన్నారు. ఐద్వా చేపట్టిన సర్వేలో మండల వ్యాప్తంగా వెలుగులోకి వచ్చిన అంశాలపై బాధిత మహిళలను సమీకరించి ఆందోళన చేస్తామని ఐద్వా నేతలు హెచ్చరించారు.

## కాంట్రాక్ట్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా ఎస్కే బాజీ సాహెబ్



**టీ మీడియా, ఏప్రిల్ 7 , సత్తుపల్లి:** సత్తుపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా ఎస్కె బాజీ సాహెబ్ ని నియమిస్తూ నియామక పత్రాన్ని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ అందజేశారు.సత్తుపల్లి ఏరియాకు వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన సందర్భంగా ఎస్.కె బాజీ సాహెబ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా గౌరవ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డికి , అధ్యక్షులు శ్రీ జనక్ ప్రసాద్ కి, స్థానిక ఎమ్మెల్యేకి, జనరల్ సెక్రెటరీ ధర్మపురి కి, రీజినల్ ఇంచార్జ్ ఆల్బర్ట్ కి, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## విజయ ఇంజినీరింగ్ కాలేజీలో ఆవిష్కార్ 2026 పోస్టర్ ఆవిష్కరణ




**టీ మీడియా ,ఏప్రిల్ 7, కొణిజర్ల :**విజయ ఇంజినీరింగ్ కాలేజీలో ఏప్రిల్ 10, 11 తేదీలలో నిర్వహించనున్న "అవిష్కార్ 2026" వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయలక్ష్మి కిరణ్ కుమార్, సంయుక్తంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ ప్రదర్శనలు, టపాసుల సందడి, ఉత్సాహభరిత కేరింతలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని కళాశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చారు.చైర్మన్ పరుపల్లి ఉషాకిరణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు అవిష్కార్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి వేడుకల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.వైస్ చైర్‌పర్సన్ పరుపల్లి విజయలక్ష్మి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, సాంకేతిక విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 10, 11 తేదీలలో జరగనున్న అవిష్కార్ 2026 కార్యక్రమాలు విద్యార్థులకు తమ నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను ప్రదర్శించుకునే మంచి అవకాశమని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. చిన్నయ్య ,వైస్ ప్రిన్సిపాల్ డా. అయేషా తరుణం,డి. శ్రీనివాసరావు, ఏవో ఫరీద్ బాబా,పి. హరి ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరోగ్యంతో జీవితం ఆనందం.

### యువత మేలుకో ఆర్గనైజేషన్

**టీ మీడియా, ఏప్రిల్ 7 కూసుమంచి.** :జీవిత ఆరోగ్యంలో చిట్కాలు పాటిస్తే ప్రతి ఒక్కరి జీవితం ఆనందంగా ఉంటుందని యువత మేలుకో ఆర్గనైజేషన్ పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవమ్ సందర్భంగా పాలేరు హైస్కూల్లో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సునిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షులు శీలం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య చిట్కాలు పాటించి తమ ఆరోగ్యాన్ని సురక్షితంగా కాపాడుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అశ్రద్ధతో వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. దాంతో జీవితం ఎంతో ఆనందమయం కలుగుతుందని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమములో ఆర్గనైజేషన్ సభ్యులు బొంకూరి నాగార్జున, బండారు రాజు, చెరుకుపల్లి వీర చక్రం, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

**టీ మీడియా,ఏప్రిల్7, టేకులపల్లి:** టేకులపల్లి మండలం బిల్లుడుతండా గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతీ పేదవాళ్లకు ప్రభుత్వం అండగా ఉంటూ ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్నారు.ప్రతీ పేదవాడు కూడా సన్న బియ్యం తినాలి అనే ఆలోచనతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, నేడు ఉన్నోడు, లేనోడు అనే తేడా లేకుండా పేద కుటుంబాలు సైతం సన్నబియ్యం అన్నం తినేలా వారి మనస్సులో పేదవాళ్ళు అనే భావం లేకుండా సంతోషాన్ని నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దీక్షలను పట్టించుకోని ఐటీసీ యాజమాన్యం

**టీ మీడియా,ఏప్రిల్7, బూర్గంపహాడ్ :** కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరసన రిలే దీక్షలను ఐటీసీ యాజమాన్యం పట్టించు కోవడం లేదని, రానున్న రోజుల్లో సమ్మెబాట పట్టి తమ హక్కులు, సమస్యలకు పరిష్కరాలు సాధించుకుంటామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్‌పాషా అన్నారు.



మంగళవారం రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకోవడంతో దీక్షలకు బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారుడు పొడియం నరేందర్‌తో పాటు జేఏసీ సభ్యులు కందాల వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, జాన్సన్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి సంఘీభావం తెలిపి కార్మికుల సమస్యలు సాధించేంత వరకు వారికి అండగా ఉంటామన్నారు.జేఏసీ సభ్యులు నర్సింహారావు, యలం కుమార్, బార్ల వెంకటేశ్వర్లు, సందీప్ దీక్షల్లో కూర్చోగా వారికి పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13 రోజులు కావస్తున్నా ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడం లేదన్నారు. వారి సమస్యలను గాలి కొదిలేస్తుందని, రానున్న రోజుల్లో నిరసన దీక్షలు మరింత ఉధృతం చేయడంతో పాటు అవసరమైతే సమ్మెకు సైతం దిగుతామని హెచ్చరించారు. సమ్మె చేసైనా హక్కులను సాధించి సమస్యలు పరిష్కరించేలా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఇప్పటికైనా ఐటీసీ యాజమాన్యం కాంట్రాక్టు సమస్యలపై చర్చలకు పిలవాలని, లేదంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ దీక్షల్లో కాంట్రాక్టు కార్మికులు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### ఇందిరమ్మ ఇండ్లపై అధికారుల సమీక్ష

**టీ మీడియా,ఏప్రిల్ 07,సింగరేణి(కారేపల్లి):**సింగరేణి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, జీపీవో లతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీడీవో, తహసీల్దార్ లు మాట్లాడుతూ ఏప్రిల్ నెల చివరి నాటికి మండలంలో 500 పైగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయించాలని కోరారు. ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకోని వారిని నిర్మాణం పూర్తి చేసేలా చైతన్యం చేయాలన్నారు. మండలంలో 47 ఇండ్లు నిర్మాణం చేపట్టలేదని వాటిని ప్రారంభించి పూర్తి అయ్యేలా కార్యదర్శులు కృషి చేయాలన్నారు. మండలంలో గుడిసెలు లేని మండలంగా తీర్చిదిద్దటంలో అన్ని శాఖల సమిష్టిగా సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈసమావేశంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

### -ముఖ్యఅతిథి డాక్టర్ కురపాటి ప్రదీప్

**టీ మీడియా , ఏప్రిల్ 7, ఖమ్మం :**ఖమ్మం నారాయణ స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి . ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రామ్కీ మార్గదర్శకత్వంలో కార్యక్రమాన్ని అద్భుతంగా నడిపించారు . ఈ వేడుకలకు ప్రముఖ పీడియాట్రీషియన్ ( బాలల వైద్య నిపుణులు ) డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు . విద్యార్థులను కేవలం ర్యాంకుల కోసం కాకుండా , కులమతాలకు అతీతంగా ఉన్నతమైన విలువలు కలిగిన ఉత్తమ భారతీయులుగా తీర్చిదిద్దాలని కోరారు . సమాజం పట్ల బాధ్యత , దేశం పట్ల గౌరవం ఉన్న పౌరులుగా పిల్లలను పెంచడం తల్లిదండ్రుల ప్రథమ కర్తవ్యమని ఆయన ఉద్ఘాటించారు . వేదికపై చిన్నారులతో కలిసి ఉత్సాహంగా నృత్యం (డ్యాన్స్) చేయడం విశేషం . ఆయన సరదాగా పిల్లలతో మమేకమవ్వడం అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది . ఏజీఎం రామ్కీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలో ప్రిన్సిపాల్ఎ, కోఆర్డినేటర్లు , ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను అందజేసి , వారిని అభినందించారు . రామ్కీ గైడ్‌లైన్స్‌లో నిర్వహించబడిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతమైందని , విద్యార్థులకు ఇది ఒక మధుర జ్ఞాపకమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## సంత బంద్‌కు గ్రామపంచాయతీ నోటీస్

స్పందిస్తూ 2014 సంవత్సరం నుండి సంతపై వచ్చిన ఆదాయంలో 15 శాతం గ్రామపంచాయతీకి చెల్లించాలని నోటీలు పంపారన్నారు.శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వాహణ దాతల విరాళాలపై నడుస్తుందని ఇప్పుడు ఒకే సారి 2014 నుండి ఇప్పటి వరకు సుమారు రూ.6 లక్షలు కట్టాలని పేర్కొనటం సంత ఆదాయ దృశ్య సాధ్యం కాదని తెలిపారు. సంత నిలిపివేస్తే అరకొర వచ్చే ఆదాయం సైతం రాకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

## ఎర్ర శ్రీకాంత్ ప్రథమ వర్ధంతి



**టీ మీడియా, ఏప్రిల్ 7, ముదిగొండ :**
ముదిగొండ మచ్చవీరయ్య భవనంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ ముదిగొండమండల కమిటీ ఆధ్వర్యంలోసిఐటియు నేత ఖమ్మం జిల్లా ఉద్యమ నిర్మాత అయినటువంటి ఎర్ర శ్రీకాంత్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు ముదిగొండ మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు ఈరోజు ముదిగొండ మచ్చ వీరయ్య గారి భవనంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ ముదిగొండ.మండల కమిటీ సమావేశం చెరుకుపల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి. ముఖ్య అతిథిగా సిఐటియు ముదిగొండ మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ గారు చనిపోయి సంవత్సరకాలం అయినప్పటికీ ఆయన చేసిన సేవలు ఉద్యమ పోరాటాలు అసంఘటిత రంగ కార్మికులకు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయి ఆయన.నేర్పిన క్రమశిక్షణ నియమాలను పాటిస్తే ఏ ఒక్క కార్యకర్త సంఘానికి దూరం కాడని ఆయన తెలియజేశారు కాబట్టి రానున్న కాలంలో కార్మికులను ఐక్యం చేయడంలో మరింత పట్టుదలతో పనిచేయాలని కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఉద్యమ పోరాటాలను బలోపేతం చేయాలని ఆయన తెలియజేశారు . అప్పుడే ఎర్ర శ్రీకాంత్ గారికి నిజమైన నివాళులని ఆయన తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బ్రహ్మాచారి రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెట్టబోయిన వెంకటేశ్వర్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నా రోజు ఈశ్వర చారి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య బిల్లింగ్ వర్కర్ సీనియర్ నాయకులు అంతోటి రాజు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో చలివేంద్రం ప్రారంభం

### దాహార్తిని తీర్చేందుకు అధికారుల చొరవ

**టీ మీడియా ఏప్రిల్ 7 ముదిగొండ :**వేసవి కాలాన్ని పురస్కరించుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు.



గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంపీఓ,వాల్మీకి కిషోర్,సర్పంచ్ సలీమా ఖాసీం బాబు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో బాటసారులు, కూలీలు మరియు సామాన్య ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) విజయ్ రాజు, ఏఈపిఆర్ అప్పారావు, ఉప సర్పంచ్ రమాదేవి పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన కనీస వసతుల కల్పనలో పంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్, వార్డు మెంబర్లు మహ్మద్ నజీర్,కన్నోజు ఉపేంద్ర చారి,కామిశెట్టి సతీష్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని ప్రతిభకు గుర్తింపు

### స్వాతి చిత్రాలకు అధికారుల ప్రోత్సాహం

**టీ మీడియా ,ఏప్రిల్ 7 ,కొణిజర్ల :**తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఇర్పా స్వాతి చిత్రలేఖనంలో తన ప్రతిభను మరోసారి చాటుకుంది. స్వాతి గీసిన చిత్రాలను భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కి అందజేశారు.



ఇప్పటికే స్వాతి చిత్రలేఖన ప్రతిభను గుర్తించిన ప్రాజెక్టు అధికారి రాహుల్ , గతంలో ఆమెను గిరిజన మ్యూజియంలో ప్రదర్శించేందుకు చిత్రాలు గీయమని ప్రోత్సహించారు. ఇందుకోసం రూ. 22,500 ఆర్థిక సహాయం కూడా అందజేశారు.తాజాగా స్వాతి రూపొందించిన చిత్రాలను స్వీకరించిన రాహుల్ , ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఫైన్ ఆర్ట్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థికంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉత్తమ చిత్రాలకుగాను స్వాతికి రూ. 7,000 ప్రోత్సాహకంగా అందజేశారు.గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఇంతటి ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని, ఇలాంటి ప్రతిభావంతులకు మరింత ప్రోత్సాహం అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రజని పాల్గొన్నారు.

## తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన దాసరి జయ చందర్

**ీ మీడియా, ఏప్రి ల్ 7 , ఖమ్మం :**ఖమ్మం మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు సమక్షంలో ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, 30 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మా ఉదయ్ మాజీ కౌన్సిలర్ సింగం



అంజయ్య, నగర కాంగ్రెస్ నాయకులు దేవర వెంకన్న, మన్నే హరికృష్ణ, వట్టికూటి ఉమా ప్రసాద్ తదితరులు. లిగౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లి ఖమ్మం నియోజక వర్గంలో పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికీ చేరే విధంగా చూడాలని, మీ హయం లో మంత్రి గారి ఆకాంక్షల మేరకు సర్వతో ముఖాభివృద్ధి జరగాలని కోరుకుంతున్నామని అన్నారు.

